ఆకాశవాణి కేంద్రం హైదరాబాద్,

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 30.08.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ ఆర్థిక సాంకేతిక పరిజ్ఞాన రంగం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలను సులభతరం చేయబోతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో వాధ్ వన్ రేవుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు శంకుస్థాపన చేశారు.
3. మహిళలు భాగస్వాములు కాకపోతే దేశం ఆశించిన అభివృద్ధిని సకాలంలో సాధించలేమని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు.
4. పారిస్‌లో జరుగుతున్న పారాలింపిక్ క్రీడల్లో, మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ (SH1) పోటీలో భారతదేశానికి చెందిన అవనీ లేఖరా బంగారు పతకం గెలుచుకోగా, మోనా అగర్వాల్ కాంస్య పతకం సాధించారు.

--------

**EVE. PM - VADHVAN PORT**

మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో వాధ్వాన్ రేవుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు శంకుస్థాపన చేశారు. మత్స్యకారులకు వివిధ రకాల మత్స్య ప్రాజెక్టులను ప్రారంభించి, ట్రాన్స్ పాండర్లు, కిసాన్ క్రెడిట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... గత దశాబ్దంలో భారత సముద్ర తీరంలో గొప్ప అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వం ఓడరేవులను ఆధునీకరించిందని, జలమార్గాలను అభివృద్ధి చేసిందని, ఈ దిశగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడం జరిగిందని వివరించారు. ప్రయివేటు పెట్టుబడులు కూడా పెరిగాయని, యువతకు ప్రయోజనాలు, కొత్త అవకాశాలు

లభిస్తున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంతం మొత్తం ఆర్థిక చిత్రాన్ని మారుస్తుందని నరేంద్రమోదీ అన్నారు. ఈ వాధ్వన్ ఓడరేవు ప్రాజెక్టు వ్యయం దాదాపు 76,000 కోట్ల రూపాయలు. కాగా, పెద్ద కంటైనర్ నౌకలను, భారీ నౌకలు, అతి భారీ రవాణ నౌకలను ఈ రేవులో లంగర్ వేస్తారు. ఆర్థిక వృద్ధిని పెంచే ప్రపంచ స్థాయి సముద్ర మహా ద్వారం ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. కాగా, పాల్ఘర్ జిల్లాలోని దహను పట్టణానికి సమీపంలో ఉన్న వాధ్వన్ ఓడరేవు భారతదేశంలోని అతిపెద్ద లోతైన నీటి నౌకాశ్రయాలలో ఒకటిగా ఉంది.

**NSD**

## PM - FINTECH

భారతదేశ ఆర్థిక సాంకేతిక పరిజ్ఞాన రంగం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలను సులభతరం చేయబోతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ముంబైలో ఈరోజు జరిగిన ప్రత్యేక గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ (GFF) 2024ను ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడుతూ.... భారతదేశం ఫిన్‌టెక్ వ్యాప్తి చురుగ్గా సాగుతోందని ప్రపంచంలోని వాస్తవమైన డిజిటల్ లావాదేవీలలో సగం భారతదేశంలోనే జరుగుతున్నాయని ప్రధానమంత్రి వివరించారు. ఆర్థిక సేవలను ప్రజాస్వామ్యం చేయడంలో ఫిన్‌టెక్ గణనీయమైన పాత్ర పోషించిందని వ్యాఖ్యానించారు. డిజిటల్ లావాదేవీలు సమాంతర ఆర్థిక వ్యవస్థ ముప్పును తగ్గించాయని, బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకతను పెంచాయని ఆయన అన్నారు. భారతదేశంలో ఫిన్‌టెక్ తీసుకొచ్చిన పరివర్తన కేవలం సాంకేతిక పరిజ్ఞానానికే పరిమితం కాదని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు; ఈ కార్యక్రమాల సామాజిక ప్రభావం చాలా విస్తృతమైందని అంటూ... భారతదేశం ఫిన్‌టెక్ ఆవిష్కరణను ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఈ పరిశ్రమ గత దశాబ్దంలో 500 శాతం స్టార్టప్ వృద్ధిని సాధించడంతో పాటుగా 31 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ రికార్డు పెట్టుబడిని పొందిందని నరేంద్రమోదీ తెలిపారు.

ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ... ప్రతి పౌరుడి ఆకాంక్షలను తీర్చడానికి సాంకేతికత చోధక శక్తిగా భారత ఆర్థిక, సాంకేతిక రంగం ఫిన్ టెక్ ఉందని అన్నారు. ఫిన్‌టెక్ చిత్రపటంలో సరికొత్త ఆవిష్కరణలను వివరించే

GFF ప్రదర్శనను కూడా ప్రధాన మంత్రి సందర్శించారు.

**NSD**

## REV VP-WOMEN

మహిళలు భాగస్వాములు కాకపోతే దేశం ఆశించిన అభివృద్ధిని సకాలంలో సాధించలేమని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. ఈరోజు ఢిల్లీలోని భారతి కాలేజ్ ఆఫ్ యూనివర్సిటీలో "విక్షిత్ భారత్‌లో మహిళల పాత్ర" అనే అంశంపై జరిగిన ఇష్టాగోష్టి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ధన్కడ్ మాట్లాడుతూ... వికసిత్ భారత్ నిర్మాణంలో మహిళలు చాలా ముఖ్యమైన భాగస్వాములని అన్నారు. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనపై బాధను వ్యక్తం చేస్తూ ఉప రాష్ట్రపతి, ప్రస్తుత సమాజం నాగరిక సమాజం కాదని, తమకు సురక్షితంగా లేదని మహిళలు, బాలికలు భావిస్తున్నారని అన్నారు. భారతదేశం పరిణతి చెందిన, అధునాతనమైన, అధికారిక ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా వేగంగా దూసుకుపోతోందని ఆయన అన్నారు. దేశం పటిష్టమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను తయారు చేసే గమనంలో సాగుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు.

## VICE PRESIDENT- UTTARAKHAND VISIT

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రెండు రోజుల పర్యటన నిమిత్తం రేపు ఉత్తరాఖండ్‌కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ధన్కడ్ డెహ్రాడూన్‌లోని CSIR-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియంలో శాస్త్రవేత్తలు, బోధనా సిబ్బంది, విద్యార్థులతో సంభాషిస్తారు. ధంఖర్ డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీతో పాటు రిషికేశ్ లోని AIIMS ను కూడా సందర్శించి, విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషిస్తారు.

NSD

### JAISHANKAR - PAK

పాకిస్థాన్ తో చర్చల యుగం ముగిసిందని, ఇంకా చేతలకే పని ఉందని విదేశాంగ శాఖ

మంత్రి డాక్టర్ జైశంకర్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ – పాకిస్థాన్ తో చర్చలు జరపాలని మన దేశం తాపత్రయపడడం లేదని, ఆ దేశానికి సంబంధించి ఏమైనా సంఘటనలు సానుకూలంగా జరిగినా, ప్రతికూలంగా జరిగినా కొత్త ఢిల్లీ స్పందిస్తుందన్నారు. జమ్ము కాశ్మీర్లో 370వ అధికరణ రద్దు కొనసాగుతుందన్నారు. కాగా బంగ్లాదేశ్ గురించి ఆయన మాట్లాడుతూ ... ఆ దేశ ప్రస్తుత ఆపద్ధర్మ ప్రభుత్వంతో భారత్ చర్చలు జరుపుతుందని, రాజకీయ మార్పులు జరిగినప్పటికీ పరస్పర ప్రయోజనకరమైన చర్చలు జరపవలసి ఉందని అన్నారు. మాల్దీవులతో భారత సంబంధాలలో ఎత్తుపల్లాలున్నాయని జైశంకర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఆఫ్ఘనిస్థాన్ తో భారత్ కు గల సంబంధాన్ని గురించి విదేశాంగ శాఖ మంత్రి మాట్లాడుతూ ఇరు దేశాల ప్రజల మధ్య సామాజిక స్థాయిలో సంబంధాలు పటిష్టంగా ఉన్నాయని, మన దేశపు ఆఫ్ఘన్ విధానాన్ని పూర్తిగా సమీక్షించాక ఏం చేయాలో ఆలోచించవలసి ఉంటుందని జైశంకర్ అన్నారు.

**ఎస్ ఎస్ డి**

**PM- BRUNEI - SINGAPORE**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ బ్రూనే, సింగపూర్ పర్యటనకై మంగళవారం బయలుదేరి వెళతారు. ఆయన వచ్చే నెల 3వ తేదీన బ్రూనె, దారుస్సలాం సందర్శిస్తారు. బ్రూనే సుల్తాన్ హాజీ హసనల్ బోల్ కియా ఆహ్వానం మేరకు నరేంద్రమోదీ ఈ పర్యటన చేపట్టారని కొత్త ఢిల్లీలో ఈరోజు విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాకు చెప్పారు. భారత ప్రధానమంత్రి ఒకరు ఈ దేశంలో ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే మొదటిసారి. భారత్ – బ్రూనే మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 40 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ పర్యటన జరుగుతోంది. కాగా నరేంద్రమోదీ తన రెండవ ఘట్టం పర్యటనలో బుధవారం నాడు సింగపూర్ ను సందర్శిస్తారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ ఓంగ్ ఆహ్వానం మేరకు భారత ప్రధానమంత్రి ఆ దేశ పర్యటనకు వెళుతున్నారు.

**NSD**

**REV CHAMPAI SOREN BJP**

ఈ మధ్యాహ్నం రాంచీలోని ధృవా మైదాన్‌లో జరిగిన కార్యక్రమంలో జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ బీజేపీలో చేరారు. జార్ఖండ్ బీజేపీ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జ్, కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మతో సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. బంగ్లాదేశ్ నుండి చొరబాటు బెడద కారణంగా రాష్ట్రంలోని సంతాల్ పరగణా ప్రాంతంలో గిరిజన తెగకు గుర్తింపు ముప్పు ఏర్పడినందు వల్ల వారి ఉనికిని కాపాడేందుకు తాను బిజెపిలో చేరుతున్నట్లు చంపై సోరెన్ గతంలో ప్రకటించారు.

NSD

**BJP - CONG CORRUPTION**

కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు దుష్పరిపాలన, అవినీతికి పేరు పొందాయని బీజేపీ ఆరోపించింది. కొత్త ఢిల్లీలో ఈరోజు మీడియాతో ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రేమ్ శుక్లా మాట్లాడుతూ... దేశంలోని తొమ్మిది కొండ రాష్ట్రాలలో హిమాచల్ ప్రదేశ్ అత్యంత అధ్వాన్నమైన ఆర్థిక పరిస్థితిలో ఉందని అన్నారు. దేశంలోనే అత్యధిక తలసరి అప్పులున్న రాష్ట్రంగా హిమాచల్‌ప్రదేశ్ రెండో స్థానంలో నిలిచిందని ఆరోపించారు.

NSD

**JITENDRA - PENSIONERS**

పించనుదారుల సౌకర్యం కోసం ప్రభుత్వం సరళీకృతం చేసిన ఒకే పెన్షన్ దరఖాస్తు ఫారం ను కేంద్ర ప్రభుత్వం వాడకంలోకి తీసుకు వచ్చింది. భవిష్య పథకాన్ని e-HRMSతో డిజిటల్ గా విలీనం చేసింది. సిబ్బంది ప్రజా ఫిర్యాదులు పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు కొత్త ఢిల్లీలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కొత్త చర్యలను అమల్లోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరళమైన ఒకే దరఖాస్తు వల్ల, భవిష్య ను e-HRMSతో అనుసంధానం చేయడం వల్ల, పించనుదారులకు సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

**EVE PARALYMPICS**

పారిస్‌లో జరుగుతున్న పారాలింపిక్ క్రీడల్లో, మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ (SH1) పోటీలో భారతదేశానికి చెందిన అవనీ లేఖరా 249.7 గేమ్‌ల రికార్డుతో బంగారు పతకం గెలుచుకోగా, మోనా అగర్వాల్ 228.7 స్కోరుతో కాంస్య పతకం సాధించారు.
కాగా మహిళల 100 మీటర్ల టి35 ఫైనల్స్ లో ప్రీతి కాంస్య పతకం సాధించారు. 14.21 సెకన్లలో ఆమె లక్ష్యాన్ని చేరుకుని కాంస్యం దక్కించుకున్నారు. ఈ పోటీల్లో ఇప్పటివరకు భారత్ కు 3 పతకాలు లభించాయి.
వీరితో పాటు మహిళల 100 మీటర్ల టీ35 ఫైనల్లో ప్రీతి కాంస్యం పతకం సాధించింది. దాంతో, పారిస్ పారిలింపిక్స్ లో భారత్ ఖాతాలో మూడో పతకం చేరింది. 100 మీటర్ల ఫైనల్లో ప్రీతి చిరుతలా పరుగెత్తింది. 14.21 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకున్న ఆమె మూడో స్థానంతో కాంస్యం ముద్దాడింది.
సుహాస్ యతిరాజ్ రెండవ గ్రూప్ A బ్యాడ్మింటన్ మ్యాచ్‌లో దక్షిణ కొరియాకు చెందిన క్యున్ హ్వాన్ షిన్‌తో వరుస గేమ్‌లలో గెలిచి సెమీ-ఫైనల్ కు చేరుకున్నారు.
పారా బ్యాడ్మింటన్ రెండవ పురుషుల సింగిల్స్ SL3 గ్రూప్ A మ్యాచ్‌లో చైనాకు చెందిన యాంగ్ జియాన్యువాన్‌ను వరుస గేమ్‌లలో ఓడించి నితేష్ కుమార్ సెమీఫైనల్‌కు అర్హత సాధించారు.
మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విలువిద్యలో సరిత రౌండ్ ఆఫ్ 16లోకి ప్రవేశించారు. ఎలిమినేషన్ రౌండ్‌లో ఆమె మలేషియాకు చెందిన నూర్ జన్నటన్ అబ్దుల్ జలీల్‌పై 138-124 తేడాతో విజయం సాధించింది.

NSD

CM TOURISM:

తెలంగాణ రాష్ట్రంలో పర్యటక అభివృద్ధికి కొత్త విధానాన్ని రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యాటక రంగంపై సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితమైన దేవాయాద పర్యాటకం ఆరోగ్య పర్యాటకం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

**JITENDRA-PENSIONERS**

In a move to simplify the process for the pensioners, the government today launched a single simplified pension application form and digital integration of Bhavishya with e-HRMS. These unique initiatives were launched by the Minister of State for Ministry of Personnel, Public Grievances and Pensions Dr. Jitendra Singh in New Delhi through video conferencing. Speaking on this occasion, Dr. Singh said, the government is committed to ease of living. He said, single simplified pension application form and digital integration of Bhavishya with e-HRMS will simplify the process for pensioners. Secretary of Department of Personnel and Training Vivek Joshi termed these initiatives a significant milestone to enhance human resource management. He said, nine pension forms have been merged and a new single form has been created which will simplify the pension process.Secretary Pensions V Srinivas said, with the integration of Bhavishya with e-HRMS, real time tracking of pension application by the pensioners will be possible. He said, pensioners will be given status through SMS and emails.

**JAISHANKAR - PAK**

External Affairs Minister Dr S Jaishankar today said that the era of uninterrupted dialogue with Pakistan is over, underlining that actions have consequences. Dr Jaishankar stated this during a book launch in New Delhi. He said that India is not passive with regard to dealing with Pakistan and New Delhi will react whether events take a positive or a negative direction. He added that article 370 in Jammu and Kashmir is done.

**[ SB - <<https://x.com/ANI/status/1829401657135837605>> ]**

Talking about Bangladesh, the Minister said that India will deal with the government of the day in the neighbouring country and it has to look for mutuality of interest amidst the political changes there. On India's relationship with Maldives, he said there have been ups and downs in India's approach to Maldives.

**[ SB - <<https://x.com/ANI/status/1829405141545406644>> ]**

Referring to India's relation with Afghanistan, Dr Jaishankar said people-to-people relations are strong on a societal level and after reviewing India's Afgan policy, New Delhi is clear about its interest. He also said that neighbours are always a conundrum and every country has challenges with its neighbours.

**EVE. PM - VADHVAN PORT**

Prime Minister Narendra Modi laid the foundation stone of Vadhvan Port in Palghar district of Maharashtra. He also inaugurated various fisheries projects and distributed transponders and Kisan Credit Cards to fishermen. Speaking on the occasion, the Prime Minister said that in the last decade, development on India's coast has gained unprecedented pace. He noted that the government has modernized ports, developed waterways, and invested lakhs and crores of rupees in this direction. The Prime Minister added that private investment has also increased, providing benefits and new opportunities for youths. Mr. Modi said that today the whole world is looking at Vadhvan Port, which will change the economic picture of this entire region. He emphasized that today is a historic day in India's journey towards progress, and a developed Maharashtra is an essential part of the resolve for a Developed India.

The cost of this project is around 76,000 crore rupees. It aims to establish a world-class maritime gateway that will boost the country's trade and economic growth by catering to large container vessels, offering deeper drafts, and accommodating ultra-large cargo ships. Vadhvan Port, located near Dahanu town in Palghar district, will be one of India's largest deep-water ports and will provide direct connectivity to international shipping routes, reducing transit times and costs. The Prime Minister also inaugurated and laid the foundation stone for 218 fisheries projects worth around 1,560 crore rupees, aimed at bolstering the sector's infrastructure and productivity across the nation. Additionally, the Prime Minister launched the National Rollout of the Vessel Communication and Support System at a cost of around ₹364 crore. Under this project, one lakh transponders will be installed in a phased manner on mechanized and motorized fishing vessels in 13 coastal states and Union Territories.

**EVE. MUMBAI PM - FINTECH**

Prime Minister Narendra Modi today said that India's fintech sector is going to ease the lives of people globally. Addressing a special Global Fintech Fest (GFF) 2024 in Mumbai, the Prime Minister noted that India's fintech adoption is unmatched in speed and scale, with half of the world's real-time digital transactions occurring in India. The Prime Minister remarked that fintech has played a significant role in democratizing financial services. He added that digital transactions have diminished the menace of the parallel economy and increased transparency in the banking system. The Prime Minister emphasized that the transformation brought about by fintech in India is not limited to just technology; the social impact of these initiatives is far-reaching. Hailing India's fintech innovation, the Prime Minister noted that the industry has received a record investment of more than 31 billion dollars, along with witnessing a startup growth of 500 percent in the last decade. Speaking on the occasion, Governor of the Reserve Bank of India Shaktikanta Das opined that India now stands on the cusp of a transformation where technology will be the engine to meet the aspirations of every citizen. The Prime Minister also visited the GFF exhibition, which showcased the latest innovations in the fintech landscape.

The Global Fintech Fest (GFF) 2024 is being jointly organized by the Payments Council of India, the National Payments Corporation of India, and the Fintech Convergence Council. Around 800 speakers, including policymakers, regulators, senior bankers, industry captains, and academicians from India and various other countries, will address more than 350 sessions at the conference. It is worth mentioning that Fintech aims to make financial services more efficient, accessible, and user-friendly through technological advancements.

**VICE PRESIDENT- UTTARAKHAND VISIT**

Vice-President Jagdeep Dhankhar will depart for a two-day visit to Uttarakhand tomorrow. During his tour, Mr Dhankhar will interact with scientists, faculty members and students at CSIR-Indian Institute of Petroleum in Dehradun. Vice-President Dhankhar will also visit the Rashtriya Indian Military College in Dehradun as well as AIIMS Rishikesh, where he will interact with the students and faculty members of the institute.

**REV VP-WOMEN**

Vice President Jagdeep Dhankhar has said that the country can not achieve the desired growth in time if women are not part of it. He was addressing an interactive session on "Role of Women in Viksit Bharat" at Bharati College of University of Delhi today. Mr Dhankhar said, women are most important stakeholders in the making of Viksit Bharat. Expressing pain over the Kolkata rape and murder incident, he said, where women and girls do not feel safe that society is not a civilized society. He said, India is heading fast towards to become a mature, sophisticated and formal economy. The Vice President said, the nation is in track to make a robust industrial ecosystem. He said, people are getting higher standards of living with basic facilities like House with toilet, Gas Connection, Water tap Connection. Mr Dhankhar said, a decade back India was among fragile five but now it is among top five economies. Expressing concern on Climate Change, the Vice President said, the world is facing existential challenge due to climate change. He asked people specially students to plant trees to protect planet earth.

**BJP - CONG CORRUPTION**

BJP today alleged that Congress governments in Karnataka and Himachal Pradesh are infamous for mis-governance and corruption. Briefing media in New Delhi, party spokesperson Prem Shukla said that it has come to light that Himachal Pradesh has the worst economic condition among nine hill states of the country. He added that Himachal Pradesh has become the state with the second highest per capita debt in the country. Mr. Shulka said the salary of the transport workers in Karnataka was not credited to their accounts, due to which they had to go on strike. He also raised the issue of alleged corruption in Karnataka, claiming that family members of State Chief Minister Siddaramaiah and Congress President Mallikarjun Kharge are involved in land scams in the state. He demanded a CBI probe against Mr. Kharge in the alleged land scam. The BJP leader also alleged that Congress has never cared for the needs and aspirations of people and the party has always remained engaged in corruption.

**REV CHAMPAI SOREN BJP**

Former Jharkhand Chief Minister Champai Soren is scheduled to join BJP in a function at Dhurva Maidan in Ranchi this afternoon. On this occasion, several dignitaries including Jharkhand BJP assembly Election in charge and Union Minister Shivraj Singh Chouhan and Assam Chief Minister Himanta **Biswa** Sarma will be present. Earlier, Champai Soren had asserted that he is joining the BJP to save tribal identity and existence, which is at stake in the state’s Santhal Pargana region due to “rampant” infiltration from Bangladesh.

**PM- BRUNEI - SINGAPORE**

Prime Minister Narendra Modi will be on a three-day visit to Brunei and Singapore beginning Tuesday. External Affairs Spokesperson Randhir Jaiswal told the media in New Delhi that Mr. Modi will visit Brunei Darussalam on the 3rd of next month at the invitation of Sultan of Brunei Haji Hassanal Bolkiah. Mr. Jaiswal said that this will be the first-ever bilateral visit by an Indian Prime Minister to that country. He added that the visit coincides with the 40th anniversary of the establishment of diplomatic

ties between India and Brunei. Mr. Jaiswal further informed that in the second leg of his visit, Mr. Modi will arrive in Singapore on Wednesday at the invitation of the Prime Minister of Singapore, Lawrence Wong.

**CHAMPAI SOREN BJP**

Former Jharkhand Chief Minister Champai Soren joined the BJP at a function at Dhurwa Maidan in Ranchi this afternoon. Earlier, Champai Soren had asserted that he is joining the BJP to save tribal identity and existence, which is at stake in the state's Santhal Pargana region due to "rampant" infiltration from Bangladesh.

**K. K LAL/ RANCHI/PHONE/ MAIL/1618 HRS**

**REV EVE PARALYMPICS**

At Paralympic Games in Paris, India's Avani Lekhara clinched gold in the women's 10m air rifle (SH1) event with a Games record tally of 249.7, while Mona Agarwal took the bronze with an aggregate of 228.7. Avani had also become India's first woman shooter to win medals in shooting at the Tokyo Paralympics in 2021. Shooter Manish Narwal has entered into the finals of the Men's 10m Air Pistol SH1. He finished 5th in the qualification round with an aggregate of 565-12x. Suhas Yathiraj is in the semi-finals after winning his second Group A badminton match against South Korea's Kyun Hwan Shin in straight games. He is competing in the Men's Singles SL4 category. Nitesh Kumar thrashed China's Yang Jianyuan in straight games in his second men's singles SL3 group A match to qualify for the semifinals in para badminton competition. Indian duo of Sonalben Patel and Bhavaniben Patel crashed out of women's doubles table tennis WD10 event after losing 1-3 to their South Korean opponents. Sarita is into the Round of 16 of the Women's Individual Compound archery. She defeated Malaysia's Nur Jannaton Abdul Jalil 138-124 in the elimination round. Earlier, Manasi Joshi crashed out from the women's singles losing to Ukraine's Oksana Kozyna in badminton SL3 category. In men's section, Manoj Sarkar lost to Thailand's Mongkhon Bunsun in SL3 category. The Women's Discus Throw Final - F55 category is now underway. Karamjyoti Dalal and Sakshi Kasana are appearing for the country.

**EVE PARALYMPICS**

At the Paralympic Games in Paris, India's Avani Lekhara clinched gold with a Games record tally of 249.7 in shooting, while Mona Agarwal took the bronze with an aggregate of 228.7. India's Nitesh Kumar defeated China's Yang Jianyuan in straight games in his second men's singles SL3 Group A match to qualify for the semifinals in para badminton. The 29-year-old Nitesh, who had suffered permanent damage to his leg due to an accident in 2009, outclassed Yang 21-5, 21-11. With his second consecutive win, Nitesh is assured of a top-2 finish in the four-man group. The top two ranked players from each of the two groups qualify for the semifinals. Earlier, Manasi Joshi crashed out from the women's singles after losing to Ukraine's Oksana Kozyna in the SL3 category. In the men's section, Manoj Sarkar lost to Thailand's Mongkhon Bunsun in the SL3 category. The Women's Discus Throw Final - F55 category is now underway, with Karamjyoti Dalal and Sakshi Kasana representing the country.